www.eenadupratibha.net

# BOARD OF SECONDARY EDUCATION (AP)
## SUMMATIVE ASSESSMENT – I
## TENTH SOCIAL STUDIES MODEL PAPER
## (PAPER - I) (TELUGU VERSION)

| సమయం: 2 గం.45 ని. | PART A & B | గరిష్ఠ మార్కులు: 40 |
|---|---|---|
| సమయం: 2 గంటలు | PART – A | గరిష్ఠ మార్కులు: 30 |

సూచన: ప్రశ్నపత్రం **(A & B)** చదువుకోవడానికి 15 నిమిషాలు, జవాబులు రాయడానికి 2.30 గంటలు కేటాయించారు.

### సెక్షన్ – I

**సూచన: కింది నాలుగు ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాల్లో సమాధానాలు రాయండి.** **4 × 1 = 4**

**1.** మన జీవితంలో ఆదాయం కంటే ముఖ్యమైన ఇతర అంశాలకు కొన్ని ఉదాహరణలు ఇవ్వండి.

**2.** అల్ప ఉపాధి అంటే ఏం అర్థం చేసుకున్నారు? పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుంచి ఒక్కో ఉదాహరణతో వివరించండి.

**3.** ఆదర్శ గ్రామ పథకం కింద హివారే బజారు ఎన్నికవడానికి కారణమైన అక్కడి ప్రజల కృషిని తెలపండి.

**4.** రుతపవనాల ఆరంభం అంటే ఏమిటి? ఏ రుతుపవనాల వల్ల భారతదేశంలో అత్యధిక వర్షపాతం సంభవిస్తుంది? ఎందుకు?

### సెక్షన్ – II

**సూచన: కింది అయిదు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** **5 × 2 = 10**

**5.** భారతదేశ శీతోష్ణస్థితిని ప్రభావితం చేసే అంశాలను వివరించండి.

**6.** అబ్బాయిలతో పోలిస్తే అమ్మాయిల చదువుకు తల్లిదండ్రులు తక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. ఎందుకు? తెలపండి.

**7.** హిమాలయాలు మానవుడికి ఏ విధంగా ఉపయోగపడుతున్నాయి?

**8.** విచక్షణ లేకుండా ప్రజలు నీటిని కలుషితం చేస్తున్నారు. నీరు కలుషితం కాకుండా ఉండాలంటే ఏ చర్యలు చేపట్టాలి?

**9.** కింది పటాన్ని పరిశీలించి ప్రశ్నలకు జవాబులు రాయండి.




a) ఏ ప్రాంతాన్ని దక్కను పీఠభూమి అంటారు?

b) ఖనిజవనరులు సమృద్ధిగా ఉన్న పీఠభూమి ఏది?


www.eenadupratibha.net

## సెక్షన్ – III

సూచనలు: 1) కిందివాటిలో నాలుగు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

2) ఈ ప్రశ్నలకు అంతర్గత వెసులుబాటు (Internal Choice) ఉంటుంది. **4 × 4 = 16**

**10.** భారతదేశ భౌగోళిక స్వరూపాన్ని పూర్తిగా అర్థం చేసుకోవడానికి మీరు పరిశీలించాల్సిన విభాగాలేవి? వాటి గురించి వివరించండి.

(లేదా)

ఆర్థిక కార్యకలాపాలను ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాలుగా విభజించడం ఉపయోగకరమేనా? ఎందుకు? వివరించండి.

**11.** **"నీళ్లు అనేవి ప్రవహించే ఉమ్మడి వనరు అని గుర్తించే చట్టాలు, నియమాలు అవసరం. తాగునీటికి మొదటి స్థానం ఇవ్వడంతోపాటు పొందడం అనేది మానవ హక్కు. భూగర్భ జలాల వినియోగంపై పంచాయతీరాజ్ సంస్థలకు నియంత్రణ ఉండాలి".**

ప్రశ్న: భూగర్భ జలాల సక్రమ వినియోగానికి కేవలం ప్రభుత్వ చట్టాలు, నియంత్రణలు సరిపోతాయని మీరు భావిస్తున్నారా? ఎలాంటి చర్యలు చేపట్టాలని మీరు కోరుకుంటున్నారు?

(లేదా)

హిమాచల్‌ప్రదేశ్‌లో పిల్లలు చాలా ఉత్సాహంతో బడికి వస్తారు. అధిక శాతం మంది పిల్లలకు వారి పాఠశాల అనుభవం ఎంతో సంతోషదాయకంగా ఉంది. చంబా గ్రామంలో నాలుగో తరగతి చదువుతున్న నేహా **"టీచరు మమ్మల్ని ప్రేమతో చూస్తారు. పాఠాలు బాగా చెబుతారు"** అని పేర్కొంది.

ప్రశ్న: మీరు విద్యలో బాగా రాణించాలంటే ఉపాధ్యాయులు ఏం చేయాలని కోరుకుంటున్నారో మీ అభిప్రాయాలను రాయండి.

**12.** కింది గ్రాఫ్‌ను పరిశీలించి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.




a) ఏ నెలల్లో అత్యల్ప, అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి?

b) జూన్, అక్టోబరు మధ్య గరిష్ఠ వర్షపాతం ఎందుకు సంభవిస్తుంది?

c) మార్చి, మే నెలల మధ్య అత్యధిక ఉష్ణోగ్రత ఎందుకు ఉంటుంది?

d) ఉష్ణోగ్రత, వర్షపాతాల్లో మార్పులకు కారణమయ్యే భౌగోళిక అంశాలను పేర్కొనండి.

(లేదా)

కింది పట్టికను పరిశీలించి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

| భారతదేశంలో పరిశ్రమల వారీగా కార్మికుల వివరాలు 2009 – 2010 (%) | | | | | |
|---|---|---|---|---|---|
| రంగం | నివాస స్థానం | | స్త్రీ, పురుషులు | | మొత్తం |
| | గ్రామీణ | పట్టణ | పురుషులు | స్త్రీలు | కార్మికులు |
| వ్యవసాయ రంగం | 68 | 8 | 47 | 69 | 53 |
| పారిశ్రామిక రంగం | 17 | 34 | 34 | 16 | 22 |
| సేవల రంగం | 15 | 58 | 19 | 15 | 25 |
| మొత్తం | 100 | 100 | 100 | 100 | 100 |

a) వ్యవసాయ రంగంలో స్త్రీలు ఎక్కువగా పనిచేస్తున్నారు. ఎందుకు ఇలా జరుగుతుంది?

b) గత 50 సంవత్సరాలుగా అభివృద్ధి చెందిన దేశాల్లో ఏ రంగం నుంచి ఏ రంగానికి ప్రాముఖ్యం పెరిగింది?

c) ఏ రంగంలో పనిచేస్తున్నవారు తక్కువగా పట్టణాల్లో నివసిస్తున్నారు?

d) పట్టణాల్లో ఉండటానికి ఎక్కువ మంది ఇష్టపడతారు. కారణం రాయండి.

**13.** మీకు ఇచ్చిన భారతదేశ పటంలో కిందివాటిని గుర్తించండి.

1. భారతదేశ ప్రామాణిక కాల రేఖాంశం
2. థార్ ఎడారిలోని నది
3. అగ్నిపర్వతాల విస్ఫోటం వల్ల ఏర్పడిన దీవులు
4. భారతదేశం నుంచి శ్రీలంకను వేరుచేస్తున్న జలసంధి

(లేదా)

కింది పేరాలో గీత గీసిన వాటిని భారతదేశ పటంలో గుర్తించండి.

హిమాలయ నదులు జీవనదులు. ఇవి మూడు ముఖ్యమైన నదీ వ్యవస్థల కిందికి వస్తాయి. అవి గంగా, సింధు, బ్రహ్మపుత్ర. ద్వీపకల్ప నదులు జీవనదులు కావు. ద్వీపకల్ప నదుల్లో గోదావరి నది పెద్దది. పశ్చిమ కనుమల్లో పుట్టి, తూర్పు కనుమల ద్వారా ప్రవహించి బంగాళాఖాతంలో కలుస్తుంది. కృష్ణానది రెండో పెద్ద నది. గోదావరి, కృష్ణా నదుల మధ్యలో కొల్లేరు సరస్సు ఉంది.

సమయం: 30 నిమిషాలు | PART – B | మొత్తం మార్కులు: 10

## సెక్షన్ – IV

**సూచన: సరైన జవాబును ఎన్నుకుని వాటికి ఎదురుగా ఉన్న బ్రాకెట్‌లో A, B, C, D లలో ఒకదాన్ని రాయండి.**

$20 \times \frac{1}{2} = 10$

**14.** హిమాలయ కింది భాగంలో రాళ్లు, గులకరాళ్లతో కూడిన ప్రాంతం ( )

A) భాబర్ B) టెరాయి C) నల్లమృత్తికలు D) భంగర్

**15.** కిందివాటిలో ఎక్కువ ఉష్ణోగ్రతలున్న ప్రాంతం ఏది? ( )

A) ధ్రువ ప్రాంతాలు

B) భూమధ్యరేఖకు దగ్గరగా ఉండే ప్రాంతాలు

C) సమశీతోష్ణ మండల ప్రాంతాలు

D) భూమధ్య రేఖకు దూరంగా ఉండే ప్రాంతాలు

**16.** కిందివాటిలో కర్కటరేఖకు సంబంధించి తప్పుగా ఉన్నదేది? ( )

A) భారతదేశంలో కర్కటరేఖకు దక్షిణాన ఉన్న ప్రాంతం ఉష్ణ మండలంలో ఉంది.

B) మనదేశంలో కర్కటకరేఖకు ఉత్తరాన ఉన్న ప్రాంతం సమశీతోష్ణ మండలంలో ఉంది.

C) కర్కటరేఖ ఆంధ్రప్రదేశ్ ద్వారా వెళుతుంది.

D) ఇది భారతదేశాన్ని ఇంచుమించు రెండు సమభాగాలుగా చేస్తుంది.

**17.** ప్రపంచ దేశాల మధ్య అంతర ప్రభుత్వ సంఘం ఏర్పడటానికి ప్రధాన ఉద్దేశం- ( )

A) కలుషిత జలాల నివారణ B) అణు ఆయుధాల నివారణ

C) సరిహద్దు వివాదాల నివారణ D) భూగోళం వేడెక్కడాన్ని తగ్గించడం

**18.** రాష్ట్రాల బడ్జెట్‌లో చదువుపై ఎక్కువ ఖర్చు చేస్తున్న రాష్ట్రం ( )

A) బీహార్ B) హిమాచల్‌ప్రదేశ్

C) గుజరాత్ D) కర్ణాటక

**19.** కిందివాటిలో సరైంది ఏది? ( )

1. గోదావరి పుట్టిన దేశం నాసిక్, త్రయంబకం. 2. కృష్ణానది జన్మించిన స్థలం మహాబలేశ్వరం.

3. మహానది పుట్టిన స్థలం సిహావా. 4. నర్మదానది జన్మించిన ప్రదేశం అమరకంటక్.

A) 1, 2, 3, సరైనవి B) 2, 3, 4 సరైనవి

C) 1, 2, 3, 4 సరైనవి D) 1, 3, 4 సరైనవి

**20.** సహజ ప్రక్రియలను ఎక్కువగా ఉపయోగించుకుని ఏ రంగంలో వస్తువులను ఉత్పత్తి చేస్తున్నారు? ( )

A) ప్రాథమిక B) ద్వితీయ

C) తృతీయ D) సమాచార సాంకేతిక

**21.** హివారే బజారులో లేని నిషేధం- ( )

A) చెట్లను నరకడం B) అధిక సంతానం

C) బాల్య వివాహాలు D) మత్తుపానీయాలు

www.eenadupratibha.net

**22.** కిందివాటిలో సరైంది. ( )

1. వేర్వేరు వ్యక్తులకు వేర్వేరు అభివృద్ధి లక్ష్యాలు ఉండవు.

2. ఒకరికి అభివృద్ధి అయ్యేది మరొకరికి అభివృద్ధి కాకపోవచ్చు

A) 1, 2 సరైనవి B) 2 సరైంది

C) 1 సరైంది D) ఏదీకాదు

**23.** కిందివాటిలో సరికాని జత ఏది? ( )

A) రెండు నదుల మధ్య ప్రాంతం – అంతర్వేది

B) భారతదేశపు దక్షిణపు అంచు – ఇందిరాపాయింట్

C) నిమ్న హిమాలయ శ్రేణి – సతత హరితారణ్యాలు

D) జమ్ము ప్రాంతంలోని కొండలు – మిష్మికొండలు

**24.** రాజస్థాన్‌లో అత్యంత పొడవైన కాలువ- ( )

A) గాంధీజీ కాలువ B) నెహ్రూ కాలువ

C) ఇందిరాగాంధీ కాలువ D) లాల్‌బహదూర్ శాస్త్రి కాలువ

**25.** హిమాచల్ ప్రదేశ్‌ను ప్రశంసించడానికి కారణం- ( )

A) శిశు మరణాలు తక్కువ B) అక్షరాస్యత ఎక్కువ

C) నికర హాజరు శాతం ఎక్కువ D) అన్నీ

**26.** సేవారంగానికి ఉన్న ప్రాముఖ్యం ఇతర రంగాలకు లేదు ఎందుకంటే.... ( )

A) ఉత్పత్తి, ఉపాధి దృష్ట్యా వ్యవసాయ రంగం క్షీణించింది.

B) ఎక్కువ మంది సేవల రంగంలో ఉపాధి పొందుతున్నారు.

C) ఉత్పాదక కార్యకలాపాల్లో అధికభాగం ఉత్పత్తి కాకుండా సేవలు అందించడంలో ఉన్నాయి.

D) అన్నీ

**27.** మీ ప్రాంతంలో మామిడి, ఇతర పండ్లు త్వరగా పండుతున్నాయి అనుకుందాం. దీనికి దోహదం చేసే అంశం- ( )

A) తొలకరి జల్లులు B) చివరి జల్లులు

C) వ్యాపార పవనాలు D) జెట్ ప్రవాహం

**28.** భూగర్భ జలాలను రక్షించాలంటే ఏం చేయాలి? ( )

A) ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి B) ఇంకుడు గుంతలు తవ్వించాలి

C) భూగర్భ జలాల వెలికితీతపై నియంత్రణ ఉండాలి D) అన్నీ

**29.** భారతదేశంలో శిశుమరణాలు తగ్గాలంటే ఏం చేయాలి? ( )

A) పిల్లలు పుట్టకుండా చూసుకోవాలి

B) వైద్య సదుపాయాలు కలగజేసి, ప్రజల్లో శిశురక్షణ కోసం అవగాహన పెంచాలి

C) ఒకరు లేదా ఇద్దరితో సరిపెట్టాలి

D) ఏదీకాదు

**30.** మీ గ్రామం/పట్టణంలోని బజార్లలో కొందరు వస్తువులు అమ్ముతూ, చిన్న చిన్న మరమ్మతులు చేస్తూ ఉంటారు. వీరు ఏ రంగానికి చెందినవారు? ( )

A) ప్రథమ రంగం B) ద్వితీయ రంగం

C) సేవా రంగం D) వ్యవస్థీకృత రంగం

www.eenadupratibha.net

**31.** కిందివాటిలో సరైంది గుర్తించండి. ( )

1. తిరువనంతపురం సముద్రానికి దగ్గరగా ఉంది. ఇక్కడి శీతోష్ణస్థితిపై సముద్ర ప్రభావం ఎక్కువ

2. గ్యాంగ్‌టాక్ భూమధ్య రేఖకు దగ్గరగా ఉంది. ఉష్ణోగ్రతలు ఎక్కువ.

A) 1 సరైంది B) 2 సరైంది

C) 1, 2 సరైనవి D) 1, 2 సరైనవి కావు

**32.** అరేబియా సముద్రంలో కలిసే నదులు ( )

A) నర్మద, తపతి B) నర్మద, తపతి, మహానది

C) నర్మద, తపతి, సింధు D) నర్మద, సింధు

**33.** వ్యవసాయం, గనులకు సంబంధించిన పనులు ఏ రంగానికి చెందినవి? ( )

A) ప్రథమ, ద్వితీయ రంగాలు B) ద్వితీయ, సేవా రంగాలు

C) ప్రథమ రంగం D) సేవారంగం

## పార్టు - B

### జవాబులు

14-A, 15-B, 16-C, 17-D, 18-B, 19-C, 20-A, 21-C; 22-B, 23-D, 24-C, 25-D, 26-D, 27-A, 28-D, 29-B, 30-C, 31-A, 32-C, 33-C.

రచయిత: బొమ్మిడి నారాయణరావు